MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY

# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

గురువారం 09-10-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

- తొలి విడతలో 115 ఎంపీటీసీ, 10 జెడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు
- మోడల్ ప్రవర్తనా నియమావళి అమలుపై కఠిన చర్యలు సూచన
- నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రత్యేక దృష్టి
- రిటర్నింగ్ అధికారులకు శిక్షణ తరగతులు పూర్తి
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

4లో


## 6 గ్యారంటీ ల పేరుతో కాంగ్రెస్ గారడి చేసింది

ఇచ్చిన హామీలు అమలులో పూర్తిగా విఫలం

ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడతాం

కాంగ్రెస్ బాకీ కార్డుతో ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పిస్తాం

మాజీ ఎమ్మెల్యే గురక జైపాల్ యాదవ్



## ఎస్సీలకు "అందని ద్రాక్ష లా హత్నూర ఎంపిపి" పదవి

- మండల పరిషత్ ఏర్పడ్డ నాటి నుండి రెండు సార్లు మాత్రమే దక్కిన పదవి
- మళ్ళీ తమ వంతు ఎప్పుడు వస్తుందో నని ఎదురుచూస్తున్న వైనం
- ముప్పై ఏండ్ల నిరీక్షణ కు బ్రేకులు పడేదెప్పుడు



## కత్వా కబ్జాపై హైడ్రా మౌనం

- మల్లంపేటలో ఓ రియల్ఎస్టేట్ సంస్థ నిర్వాకం
- మున్సిపాలిటీ నోటీసులిచ్చినా పట్టించుకోని బిల్డర్
- అధికారపార్టీ నేతల అండదండలే కారణం!
- గతేడాది ఇదేచోట విల్లాలు కూల్చిన హైడ్రా
- చెరువులో నిర్మాణాలు కనిపించడం లేదా..
- అంటూ హైడ్రాను ప్రశ్నిస్తున్న స్థానికులు

2లో



క్రైమ్ మిర్రర్

గురువారం 09-10-2025

# ఎస్సీలకు "అందని ద్రాక్ష లా హత్నూర ఎంపిపి" పదవి

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 08:** హత్నూర మండల పరిషత్ అధ్యక్ష పదవి ఎస్సి కులాలకు "అందని ద్రాక్ష పుల్లన" అనే చందంగా మారింది. మండల పరిషత్ వ్యవస్థ ఏర్పడ్డ నాటి నుండి రెండు సార్లు మాత్రమే ఎస్సి కులాలకు మండల పరిషత్ అధ్యక్ష పదవి దక్కింది. మొత్తం నలభై ఏండ్లలో ముప్పై ఏండ్లు ఇతర కులాల వారు పదవులు పొందారు. హత్నూరా మండలం ఏర్పాటు 1985 లో జరిగింది. అయితే మండల ప్రజపరిషత్ ఏర్పాటు 1987లో ప్రత్యక్ష ఎన్నికల ద్వార బి.పోచయ్య ఎస్సి వర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ప్రథమ మండల అధ్యక్ష పదవి పొందాడు. 1995 ఎంపిటిసి వ్యవస్థ ఏర్పాటుతో కొణ్యాల గ్రామానికి చెందిన ఎస్సి మహిళా పల్వంచ బూదెమ్మ కాంగ్రెస్ కాంగ్రెస్ నుండి ఎన్నిక కాబడ్డారు. 2001 సికిందలపూర్ గ్రామానికి చెందిన కె.వెంకటయ్య బీసీ జనరల్ కేటగిరీలో సీపీఐ పార్టీ నుండి ఎన్నిక కాబడ్డారు. 2006 బీసీ జనరల్ కేటగిరీలో బొర్పాట్ల గ్రామానికి చెందిన పొట్లచెరువు ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీ నుండి ఎన్నిక కాబడ్డారు. 2014 లో ఓపెన్ క్యాటగిరిలో హత్నూర కి చెందిన మహిళ నీరుడి మల్లమ్మ టీఆర్ఎస్ పార్టీ నుండి ఎన్నికయ్యారు. 2019 లో బీసీ జనరల్ దౌలాపూర్ గ్రామానికి చెందిన వావిలాల నర్సింలు టీఆర్ఎస్ నుండి ఎన్నికయ్యారు. ఇక అప్పటి నుండి ఇప్పటి వరకు ఎస్సిల కులాలు సుమారు ముప్పై ఏండ్లుగా అధ్యక్ష పదవికి దూరంగా ఉన్నారు. ఇక ఈ సారన్న ఎస్సికులాలకు అధ్యక్ష పదవి దక్కుతుందోమోనని




ఎదురు చూసిన మల్లి ఇతరులకె రిజర్వేషన్లు కేటాయించారు. ఈ రిజర్వేషన్లు కేటాయింపులు రాజకీయ నాయకుల కనుసన్నల్లో కేటాయిస్తారన్నది ఓపెన్ సీక్రెట్ గా మారింది. కాని ఈ పదవుల రొటేషన్ చట్ట బద్దంగా ఉంటే ఏ రాజకీయ నాయకులు ప్రభావితం చెయ్యలేరు. కాని అలా జరగక పోవడంతో ఎస్సికులాలకు చెందిన ప్రజలు రాజకీయంగా ఎంతో నష్ట పోతున్నారన్నది జగమెరిగిన సత్యం. ప్రభుత్వ అధికారులు ఎవరి ప్రలోభాలకు లొంగకుండా రిజర్వేషన్లు చట్ట ప్రకారం కల్పించాలని ఎస్సి కులాల ప్రజలు కోరుతున్నారు. అధ్యక్ష పదవి ఈ సారైన తమ కులాలకు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు.



## పట్నం నుంచి పల్లెకు వచ్చిన శునకాలు

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** మంగళవారము సాయంత్రము పట్నం నుంచి పల్లెలకు వీధి కుక్కలను తరలించిన అధికారులు శంకర్పల్లి మండలం కచ్చి రెడ్డి గూడ గ్రామం పొలాల వద్ద ఎవరూ లేని సమయంలో రాత్రి వచ్చి పట్టణాలలో శునకాలను పట్టి పల్లెల్లో పొలాలలో వదులుతున్నారు ఒకేసారి 50 కుక్కలకు పైగా వదలడంతో చుట్టుపక్కల గ్రామాల రైతులు పొలాల పని చేసుకోలేకపోతున్నారు రైతులు భయాందోళనకు గురవుతున్నారు. మున్సిపల్ అధికారులు చేశారా మరి ఏ ఇతర అధికారులు చేశారా ఇంకా తెలియాల్సి ఉంది

# కత్వా కబ్జాపై హైడ్రా మౌనం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** గతేడాది సెప్టెంబర్ 8వ తేదీన హైడ్రా బుల్డోజర్లు దుండిగల్‌లోని మల్లంపేట కత్వాచెరువులో నిర్మాణాలు చేశారంటూ 13విల్లాలను నేలమట్టం చేశాయి. రూ.కోట్లు పెట్టి కొన్న విల్లాలు కళ్లముందే కూలిపోతుంటే ఆ యజమానులు గుండెలవిసేలా రోదించారు. లేక్‌వ్యూ పేరుతో బిల్డర్ చేసిన పనులకు తాము బలైపోవాలా అంటూ హైడ్రాను ప్రశ్నించారు. నాటి నుంచి నేటివరకూ తమది కాని ఇంటికి కూడా ఈఎంఐలు కడుతూనే ఉన్నారు. విల్లాలు కూల్చేసిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ తమ ఖాతాలో మరో విజయం పడిందంటూ కూల్చివేతలపై ప్రకటించుకున్నారు. సరిగ్గా సంవత్సరం గడిచింది. సెప్టెంబర్ 2025లో మళ్లీ అదే ప్రాంతంలో కత్వచెరువు కనిపిస్తున్న చోటే అధికార పార్టీ నేతల అండదండలతో ఓ బిల్డర్ ఆధ్వర్యంలో కొత్త నిర్మాణాలు మొదలయ్యాయి. కత్వాచెరువు హద్దుల్లోనే పిల్లర్లు వేసి ప్రహరీ కూడా కడుతున్నారు. అక్కడ కట్టొద్దంటూ మున్సిపల్ శాఖ నుంచి నోటీసులు వచ్చినా పట్టించుకోవడం లేదు. అయినా రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులెవరూ ఈ కొత్త నిర్మాణాల వైపు కన్నెత్తికూడా చూడడంలేదు. అయితే హైడ్రా ఎందుకు ఊరుకుంటోందో అర్థం కావడం లేదు. సామాన్యుడిపై బుల్డోజర్ ప్రతాపం కనబరిచి వారి బతుకులు ఛిన్నాభిన్నం చేసిన హైడ్రాకు కొత్తగా కడుతున్న ఈ నిర్మాణాలు కనిపించడం లేదా.. చెరువులోనే కడుతున్నట్లుగా సాక్ష్యాధారాలున్నప్పటికీ హైడ్రా కమిషనర్ రంగనాథ్ వీటిపై ఎందుకు మౌనం వహిస్తున్నారు. అధికార పార్టీనేతల అండదండలు ఉండడఎ కారణమా? అని స్థానికులు ప్రశ్నలవర్షం కురిపిస్తున్నారు. బిల్డర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇప్పుడు మరో బిల్డర్ తనకున్న అధికారపార్టీ అండదండలతో నిర్మాణాలు చేపట్టి మళ్లీ అమాయకులను బలిచేస్తారా? అని ప్రశ్నిస్తున్నారు. గతేడాది కొత్తగా ఏర్పాటైన ఉత్సాహంతో దూకుడుగా విల్లాలను కూల్చేసిన హైడ్రా ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉంటూ బిల్డర్ నిర్మాణాలను పట్టించుకోవడం లేదు.




తాము స్వాధీనం చేసుకున్న ప్రాంతంలో మళ్లీ కొత్త నిర్మాణాలు వెలుస్తుంటే హైడ్రాకు కనిపించడం లేదా.. లేక అధికారపార్టీ నేతలున్నారన్న స్వామిభక్తితో ఆ దిశగా కాలు కదపడం లేదా.. కత్వాచెరువు విషయంలో హైడ్రాకు స్థానికులు సంధిస్తున్న ప్రశ్నాస్త్రాలివి. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గండిమైసమ్మ-దుండిగల్ మండలం మల్లంపేట్‌లోని కత్వాచెరువు వద్ద అక్రమనిర్మాణాలు మళ్లీ మొదలయ్యాయి. గతేడాది హైడ్రా కూల్చివేతల్లో కత్వా చెరువు హద్దుల్లో నిర్మాణాలు జరిగాయంటూ విల్లాలను కూల్చేశారు. ఆ తర్వాత విల్లాలతో పాటు అక్కడ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంది. కానీ తాజాగా మరో నిర్మాణ సంస్థ కత్వా చెరువు ఒడ్డునే నిర్మాణాలు చేపట్టింది. అప్పట్లో తాము తీసుకున్న బ్యాంక్ రుణాలు లేని ఇంటికి ఎలా కట్టాలని బాధితులు అడిగితే, అది మీకు అమ్మిన వారిని, బ్యాంకు వారిని అడగండని హైడ్రా కమిషనర్ రంగనాథ్ చెప్పినట్లు బాధితులు చెప్పారు. స్పష్టంగా చెరువుల కబ్జాలను అరికట్టడమే తమ లక్ష్యమంటున్న హైడ్రాకు మరీ కత్వా చెరువులో ఈ నిర్మాణాలు కనిపించడం లేదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

## ఎంజాయ్ మెంట్ సర్వే పరిశీలన

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** మండలంలో జరుగుతున్న ఎంజాయ్ మెంట్ సర్వేను ఆర్డీవో వేణుమాధవ్ బుధవారం పరిశీలించారు. నూతనకల్ రెవిన్యూ గ్రామంలో ఆకస్మిక తనిఖీ చేశారు. రైతులతో సర్వే నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని ,సర్వే నెంబరు లోని పూర్తి విస్తీర్ణమును తప్పకుండా సర్వే నిర్వహించి రైతుల వారీగా విస్తీర్ణమును నమోదు చేయాలని జీపివో లకు ఆదేశించారు. తహసిల్దార్ కార్యాలయంలోని రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులు, సాదాబైనామాల రెగ్యులరైజేషన్ గురించి రెవెన్యూ సిబ్బంది జిపిఓ లతో సమావేశము నిర్వహించి వెంటనే ఫైల్స్ అన్నింటిని సిద్ధము చేసి నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈనాటి కార్యక్రమంలో తాసిల్దారు శ్రీనివాసరావు ఆర్ఐ హాసన్ అహ్మద్,వంశీ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప నాయకుడు చెర్క జగన్నాథం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** జీవితాన్ని పేద ప్రజలకోసం అంకితం చేసిన త్యాగ మూర్తి గోకారం మాజీ సర్పంచ్ అమరజీవి కామ్రేడ్ చెర్క జగన్నాథం ఆశయ సాధనకు పునరంకితం అవుదామని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు.చెర్క జగన్నాథం28 వ వర్ధంతి సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలోని సిపిఎం మండల కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ చెర్క జగన్నాథం చిన్నతనంలోనే వామపక్ష భావాలకు ఆకర్షితుడై యువజన సంఘంలో చేరి తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించి సిపిఎం పార్టీ నాయకుడిగా నిరంతరం ప్రజల కోసం పనిచేస్తూ గ్రామ సర్పంచ్ గా ఎదగడాన్ని చూసి ఓర్చుకొని స్వార్థపర శక్తులు అభివృద్ధి వ్యతిరేకులు నక్సలైట్లతో చేతులు కలిపి వలిగొండ మండల కేంద్రంలో 1997 సంవత్సరములో అక్టోబరు 8 వ తేదీన మధ్యాహ్నం సమయంలో నడి రోడ్డుపై దారుణంగా హత్య చేయించారని అన్నారు.జగన్నాథాన్ని చంపినంత మాత్రాన సిపిఎం వెనక్కి పోలేదని మరింత ముందుకు పోతూ ప్రజలకుచేరువైందన్నారు గోకారం గ్రామ సర్పంచ్ గెలుస్తూ జగన్నాథం ఆశయాలను సాధిస్తుందన్నారు.జగన్నాథం కోరుకున్న



దోపిడీ పీడనలేని వ్యవస్థను తీసుకురావడం కోసం పోరాడుదామని పిలుపునిచ్చారు. జగన్నాథం ఆశయ మార్గంలో మండల వ్యాప్తంగా పార్టీ నాయకులు కార్యకర్తలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు మెరుగు వెంకటేశం, మండల కమిటీ సభ్యులు కొండె కిష్టయ్య,నాయకులు కొండూరు సత్తయ్య,వేముల లక్ష్మయ్య,గూడూరు బుచ్చిరెడ్డి,ధ్యానబోయిన యాదగిరి, కోరబోయిన మహేష్, నిలిగొండ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కంచనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మాధవనగరంలో శ్రీ శివాలయ గణపతి కార్తికేయ దేవాలయ ఉత్సవాలలో భాగంగా బుధవారం శివలింగం ధ్వజస్తంభ కార్తికేయ శిఖర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఉదయం నుంచి ఆలయంలో గణపతి పూజ ప్రత్యేక హోమం పూజలు నిర్వహించారు,వేద పండితుల వేద మంత్రోచరణల నడుమ న్యారేపతో చేసిన ధ్వజస్తంభాన్ని ప్రతిష్టింపజేశారు.ఈ కార్యక్రమానికి మండల నాయకులు హాజరయ్యారు అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో గుడి నిర్మాణ దాతలు సైరెడ్డి మల్లారెడ్డి సుజాత, మాధవరెడ్డి సులోచన, సత్తిరెడ్డి కవిత కుటుంబ సభ్యులు ధ్వజస్తంభం దాత కొంతం యాదిరెడ్డి అనసూయ కుటుంబ సభ్యులు,సాదు మల్లారెడ్డి నాయకులు దేగల పాండుయాదవ్ రేసు బుచ్చిరెడ్డి జక్క జంగారెడ్డి బద్దం గౌరారెడ్డి కొమురెల్లి బాలకృష్ణారెడ్డి వడ్డేబోయిన వెంకటేశం గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# డిస్లెక్సియా అవగాహనతో ప్రతి బిడ్డకూ విజయావకాశం:మనీషా

**క్రైమ్ మిర్రర్,మల్కాజిగిరి:** పపంచ డిస్లెక్సియా దినోత్సవం సందర్భంగా, డిస్లెక్సియా అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో డిస్లెక్సియాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిస్లెక్సియా అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అధ్యక్షులు మనీషా మాట్లాడుతూ, డిస్లెక్సియాపై సరైన అవగాహన కలిగి ఉంటే, ప్రతి బిడ్డకు విజయం సాధించే అవకాశం ఉంటుంది,విద్యను సులభతరం చేసేందుకు ట్యాబ్ లు ఉపయోగపడతాయని,డిస్లెక్సియాతో బాధపడుతున్న పిల్లలకు విద్యను మరింత సులభతరం చేసేందుకు మరియు ఆకర్షణీయంగా మార్చేందుకు అసోసియేషన్ కృషి చేస్తోందని మనీషా తెలిపారు. ఇందులో భాగంగా, అభ్యాస కేంద్రాలకు ప్రత్యేక సాఫ్ట్ వేర్ తో కూడిన 50 లెనోవా ట్యాబ్ లను విరాళంగా అందజేశామని అన్నారు. డిస్లెక్సియా అనేది చదవడం, రాయడం వంటి నైపుణ్యాలను ప్రభావితం చేసే ఒక నిర్దిష్ట అభ్యాస లోపమని,దీనికి తెలివితేటలతో ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.సరైన మద్దతు ఉంటే పిల్లలు కూడా ఇతరుల మాదిరిగానే నేర్చుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో, టోటల్ సొల్యూషన్స్ రిహాబిలేషన్ సొసైటీ టాబ్లెట్ల రక్షణ కోసం నాణ్యత కలిగిన కవర్లను అందించింది.దఅంతేకాక, కెఎం ఐటీ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్



ప్రత్యేకంగా లెర్నింగ్ సాఫ్ట్‌వేర్ మరియు గేమ్‌ను అభివృద్ధి చేసిందని మనీషా వివరించారు. ఈ సాధనాలు పిల్లలలో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, అభ్యాసాన్ని మెరుగుపరుస్తాయని ఆమె తెలిపారు.డిస్లెక్సియా ఉన్న పిల్లల పట్ల విద్యాసంస్థలు మరియు ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధను ఆమె ఈ సందర్భంగా ప్రశంసించారు.ఈ అవగాహన కార్యక్రమంలో టోటల్ సొల్యూషన్స్ రిహాబిలేషన్ సొసైటీ సెక్రటరీ పూజ జనైర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి డిసిసిబి చైర్మన్ ఆర్థిక సహాయం అందజేత

**రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి బరోసా**

**మునుగోడు క్రైమ్ మిర్రర్** మునుగోడు మండల పరిధిలోని జమస్థాన్ పల్లి గ్రామంలో గత నెలలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన అందుగుల కుశ అస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు .విషయం తెలుసుకున్న డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి కుశ కుటుంబానికి 10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక సహాయాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ నేతలు కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పంతంగి పద్మ స్వామి, నాయకులు జాజుల స్వామి గౌడ్, జాజుల శంకర్,జీనుకుంట్ల ముత్యాలు, అందుగుల యాదయ్య, జాజుల రవి, తదితరులు పాల్గొన్నారు..



# జస్టిస్ బిఆర్ గవాయ్ పై దాడి మతోన్మాదుల కుట్ర

**-మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్**



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై దాడి చేయడం మతోన్మాద ఉగ్రదాడి అని మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్ బుధవారం ఒక ప్రకటనలో మండిపడ్డారు.ఇది ఒక వ్యక్తిపై జరిగిన దాడి కాదని భారత అత్యున్నతమైనటువంటి రాజ్యాంగంపై జరిగిన దాడి అని అన్నారు.అత్యున్నతమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పైనే దాడి జరిగిందంటే సామాన్య ప్రజల సంగతి ఏంటో ఆలోచించాలన్నారు. యావత్ భారత దేశ ప్రజలంతా ఈ దాడిని ఖండించాలని ఆయన అన్నారు.ఈ దౌర్భాగ్యమైన చర్య ముమ్మాటికి మతోన్మాదుల చర్య అని అన్నారు.రానున్న రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకునే రోజు వస్తుందని అన్నారు.

# మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామానికి చెందిన బత్తిని జంగమ్మ అనారోగ్య కారణంగా ఇటీవల మరణించారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బోడిగె నరసింహగౌడ్ వారి కుటుంబ సభ్యులకు 5,000/ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామానికి చెందిన బత్తిని జంగమ్మ అనారోగ్య కారణంగా ఇటీవల మరణించారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బోడిగె నరసింహగౌడ్ వారి కుటుంబ సభ్యులకు 5,000/ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యము ఉంది అంటే అది రాజ్యాంగం భిక్షే

- సిపిఐఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి ఒక ప్రకటనలో మాట్లాడుతూ



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** ఈ దేశంలో అంతో ఇంతో ప్రజాస్వామ్యం బతికి బట్టకడుతూ వుందంటే అది రాజ్యాంగం పెడుతున్న భిక్షే! అటువంటి రాజ్యాంగాన్ని పరిరక్షించే వ్యవస్థ భారత సర్వోన్నత న్యాయస్థానం! ఆ న్యాయస్థాన అధినేత భారత ప్రధాన న్యాయమూర్తి! ఆ ప్రధాన న్యాయమూర్తి పైకి ఒక లాయర్ తన కాలికున్న బూటు తీసి, సాక్షాత్తు సర్వోన్నత న్యాయస్థానంలో విసరడం, ఈ దేశ మతమౌఢ్యానికి పరాకాష్ట దశ! అలా కాలి బూట్ విసరడం ప్రధాన న్యాయమూర్తి పైన కాదు, సర్వోన్నత రాజ్యాంగం పైన! ఈ దేశ న్యాయ వ్యవస్థ పైన! న్యాయదేవత పైన! ఆ లాయర్ కు అన్నం పెడుతున్న అన్నంగిన్నె పైన!ఆ లాయర్ కు బతుకునిచ్చిన తల్లి పైన! తన నల్లకోటుకు ఒక సాంఘిక హోదానిచ్చిన ప్రజల నమ్మకం పైన! తనకు స్వేచ్ఛనిచ్చిన ప్రజాస్వామ్యం పైన! తాను నమ్ముకున్న తన ధర్మం పైన! ఈ దుర్మార్గం వెనక ఏ శక్తి ఉన్నా ఆ శక్తిని కూకటి వేళ్లతో పెకలించకపోతే ఈ దేశ ప్రజాస్వామ్యానికి ఇంతటితో కాలం చెల్లినట్లే ప్రజాస్వామ్యవాదులు ప్రజాసంఘాలు ఏకమై ఉద్యమానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఏపీకే , పీఎం కిసాన్ లింకులు ఓపెన్ చేయొద్దు



**యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 08(క్రైమ్ మిర్రర్):** సమాచార హక్కు రక్షణ చట్టం – 2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బుటి శేఖర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ ఏపీకే , పిఎం కిసాన్ లింకులు ఓపెన్ చెయ్యొద్దని అపరిచిత వ్యక్తులు చరవాణి కి కాల్ చేసి ఓటిపిలు చెప్పమని బ్యాంకు లోన్లు ఉన్నాయని బ్యాంకు ఖాతాలు ఖాళీ అవుతున్నాయి కావున ఇలా రకరకాలుగా కాల్ చేసి అమాయక ప్రజలు బలి అవుతున్నారు కావున ఏమైనా లింకులు వస్తే ఏదైతే డిపార్ట్మెంట్ ఉంటదో ఆ డిపార్ట్మెంట్ అధికారులను సంప్రదించి సలహా తీసుకోవాలని జిల్లా ప్రజలందరికీ పత్రిక ప్రకటనలో తెలియజేస్తున్నాను

## ఉర్దూ మీడియంపాఠశాలలో ప్రారంభోత్సవ కార్యక్రమం లో హాజరైన డి.ఈ.ఓ

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్పల్లి మండలం లోని మండల పరిషత్ ప్రాథమీకోన్నత పాఠశాల ఉర్దూ మీడియం లో కే. ఎన్ ఎ .కే ఎన్ ఏ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 126 మంది విద్యార్థులకు అవసరమగు, 6,00,000 లక్షల రూపాయల విలువతో కూడిన మౌలిక వనరులను సమకూర్చారు దీనిలో భాగంగా 5 టాయిలెట్స్, 1 తరగతి గది నిర్మాణము చేపట్టారు,మిగతా 5తరగతి గదులకు కరెంటు పనులను చేపించారు, కే ఎన్ ఏ ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ ఆస్మా నిక్కత్ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదములు తెలియచేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి సుశీంద్ర రావు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థుల భవిషత్ తరగతి గదులలో నిర్మించబడుతుందని పాఠశాలలో ఉపాధ్యాయుల పనితీరును పొగడారు. ఈ కార్యక్రమంలో మండల డెవలప్ మెంట్ ఆఫీసర్ వెంకయ్య, తహసీల్దార్ సురేందర్ సార్, మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్,సీపీఎస్ జిల్లా ప్రెసిడెంట్ తాహేర్ అలీ, పాఠశాల ప్రధాన



ఉపాధ్యాయురాలు నౌషీన్ సుల్తానా, ఆదర్శ పాఠశాల ప్రధాన ఉపధ్యాయులు శోభా రాణి, ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఉదయశ్రీ, జిల్లా పాత్రికేయులు సలీం,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సరళ, పాఠశాల శ్రీయోభిలాషులు గౌస్,రఫీక్, ఉపాధ్యాయులు అర్షియ, ధన లక్ష్మి,సాలెహా మొదలగు వారు పాల్గొన్నారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు నౌషీన్ సుల్తానా మాట్లాడుతూ మౌలిక సదుపాయలు కల్పించిన వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియచేశారు.

## ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఇతర ఉన్నతాధికారులతో కలిసి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, సీఈవో గోపాల్ నాయక్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొదటి విడతలో జరిగే ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు ఎన్నికల నిర్వహణ, మోడల్ ప్రవర్తనా నియమావళి అమలు, లా అండ్ ఆర్డర్ నిర్వహణ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మొదటి విడతలో జరిగే ఎన్నికల నిర్వహణ ఎంపీటీసీ (మండల పరిషత్ టెర్మినల్ కమిటీ), జడ్పీటీసీ (జిల్లా పరిషత్ టెర్మినల్ కమిటీ) తొలి దశలో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆమె కలెక్టర్లును ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో ఎన్నికల నిర్వహణ, మోడల్ ప్రవర్తనా నియమావళి అమలు, లా అండ్ ఆర్డర్ పరిస్థితుల పర్యవేక్షణ వంటి అంశాలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తొలి విడుదల జరిగే ఎన్నికల నామినేషన్ ప్రక్రియను సజావుగా సాగేందుకు పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్లకు ఎస్పీలకు పలు సూచనలు సలహాలు అందించారు. వీడియో కాన్ఫరెన్స్‌లోపాల్గొన్నా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.... నాగర్ కర్నూల్ జిల్లాలో తొలి విడతలో జరిగే 115 ఎంపీటీసీ, 10 జడ్పిటిసి స్థానాలకు జరిగే ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, నామినేషన్ల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతులను అందించి ఎన్నికల ప్రక్రియ నిర్వహణ ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ



వహించేలా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ వివరించారు. జిల్లాలో ఎంపిటిసి, జడ్పిటిసి లకు సంబంధించి మొదటి విడతలో 115 ఎంపిటిసి స్థానాలకు, 10 జెడ్పిటిసిలు, స్థానాలకు జరిగే ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఎన్నికల నిర్వహణలో బాధ్యతలు నిర్వహించే రిటర్నింగ్ అధికారులకు శిక్షణ తరగతుల ద్వారా స్పష్టమైన ఎన్నికలకు సంబంధించిన అన్ని అంశాలను క్షుణ్ణంగా అవగాహన కల్పించడం జరిగిందని, ప్రతి మండల కేంద్రంలో నిర్వహించే ఎన్నికల నామినేషన్ల ప్రక్రియకు కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, నామినేషన్ల ప్రక్రియకు సంబంధించిన ప్రక్రియను తాను అధికారులు సందర్శించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారికి వివరించారు.

## మృతుడు రమేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం

- మాజీ సర్పంచ్ తల్లోజు హనుమంతా చారి

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి :** నాంపల్లి మండలం వడ్డేపల్లి గ్రామానికి చెందిన బుషిపాక రమేష్ ఇటీవల అనారోగ్యంతో గాంధీ హాస్పిటల్ లో చేర్కై చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్థానిక మాజీ సర్పంచ్ తల్లోజు హనుమంతా చారి బుధ వారం రమేష్ మృత దేహాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులకు 8000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ సర్పంచ్ లీల ప్రియ నాగేష్, దీవెన ఫౌండేషన్ చైర్మన్ బుషి పాక వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంపాల సైదులు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఊరపాక వెంకటయ్య, తెరటి యాదయ్య, నరసింహ, బి వెంకటయ్య, భీమన బోయిన యాదయ్య, జి వెంకటయ్య, వి.వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదు

**బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 08 (క్రైమ్ మిర్రర్) :** కార్మికులకు అన్యాయం జరుగుతే సహించేది లేదని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అన్నారు. కుత్బుల్లాపూర్ ఇండస్ట్రీ ఏరియాలో " నాసెన్స్ ల్యాబ్ కంపెనీ" లో మీనాక్షి కాంట్రాక్టర్ సర్వీస్ కాంట్రాక్ట్ లో రాజ్ కుమార్, నవీన్, అనే కార్మికులు గత కొన్ని సంవత్సరాల నుంచి నాసెన్స్ ల్యాబ్ కంపెనీ లో పనిచేసేవారు. కొన్ని అనివార్య కారణాలవల్ల పనిచేస్తున్న రాజ్ కుమార్, నవీన్, కంపెనీ ల్యాబ్ నుంచి మానేశారు. ఇద్దరు కార్మికులకి, ఒక్కనెల వేతనం మొత్తం 18000/-వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపోవడంతో పలుమార్లు మీనాక్షి సర్వీస్ కాంట్రాక్ట్ ర్ ఎన్నిసార్లు అడిగినా ఈ కార్మికుల పట్ల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తనను ఏదో రకంగా పట్టించుకోవడం లేదు అని తెలుసుకొని, అడిగి అడిగి విసుగు చెందిన కార్మికులకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన "నాసెన్స్ ల్యాబ్ కంపెనీ" కాంట్రాక్టర్ వద్దకు బయలుదేరి పలుమార్లు చర్చించి కార్మికులు, రాజ్ కుమార్, నవీన్, కి రావలసిన ఒక నెల వేత్తనం18000/- రూపాయలు ఇప్పించాడు. కార్మికులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, పాల్గొన్నారు.



## జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశ్వర్లుకు శుభాకాంక్షలు తెలిపిన చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి

**కూకట్ పల్లి, అక్టోబర్ 08 (క్రైమ్ మిర్రర్) :** జగద్గిరిగుట్ట సిఐగా నూతన బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్ ను కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ కంటెస్టెడ్ అధ్యక్షుడు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాపి రెడ్డి నగర్ నాయకులు రమేష్ యాదవ్, అక్కిరెడ్డి, మాయ బాలనర్సయ్య, వెంకటేష్ మేస్త్రి, రమణ చారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దిండిగల పురుషోత్తం జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**



**బాలానగర్, అక్టోబర్ 08 (క్రైమ్ మిర్రర్)** నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా దిండిగల పురుషోత్తం పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ కార్యాలయంలో పురుషోత్తం కు పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు భిక్షపతి, జనరల్ సెక్రెటరీ సుదర్శన్ రెడ్డి, కోఆర్డినేటర్ సురేందర్ నాయుడు, రవీందర్ రెడ్డి, బాగయ్య, కర్ణాకర్ పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## కొల్లూరు సిఐ గణేష్ పటేల్ కు అభినందనల వెల్లువ

**కూకట్ పల్లి, అక్టోబర్ 08 (క్రైమ్ మిర్రర్) :** కొల్లూరు నూతన సిఐ గా బాధ్యతలు చేపట్టిన గణేష్ పటేల్ ను బుధవారం కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ ఫేస్ 1 కు చెందిన ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు నేతలు కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వెంకటేష్ , లక్ష్మీకాంత్, విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, ఖజా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.






## ఓటు చోర్ ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

**టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్**

**కూకట్ పల్లి, అక్టోబర్ 08 (క్రైమ్ మిర్రర్) :** ఓటు చోర్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని టిపిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంటు ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పిలుపునిచ్చారు. ఏఐసిసి అగ్రనాయకత్వం ఇచ్చిన ఓట్ చోర్ కార్యక్రమం పై తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కల్పించే ఉద్దేశంతో బుధవారం మేడ్చల్ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జిలతో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ పార్టీ బాగుంటేనే ప్రభుత్వం బాగుంటుందని తద్వార ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతాయి అన్నారు. పార్టీ పెద్ద ఎత్తున తీసుకున్న ఓటు చోర్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి నియోజకవర్గం నుంచి లక్ష మందితో సంతకాల సేకరణ చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఇందుకు నాయకులు, కార్యకర్తలు గట్టిగా కృషి చేసి మన మీద అధిష్టానం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు.





## సీసీ రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**ఆలిన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

**కూకట్ పల్లి, అక్టోబర్ 08 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీలో పంతొమ్మిది లక్షల ఏనభై వేల రూపాయల నిధులతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జి. రవి, గోపి, ఆంజనేయులు, నారాయణ, చిన్న కన్న, ప్రవీణ్, రవీందర్ రెడ్డి, రాజు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్ట నూతన సిఐ వెంకటేశ్వర్లు కు చంద్రారెడ్డి శుభాకాంక్షలు వెల్లువ

**కూకట్ పల్లి, అక్టోబర్ 08 (క్రైమ్ మిర్రర్) :** జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ లో నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లు ను బుధవారం సాయంత్రం కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్తీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నరసింహులు ముదిరాజ్, ఆలయ కమిటీ చైర్మన్ పేర్ని ధర్మారావు, అధ్యక్షుడు ఆడెపు ప్రభాకర్, నాయకులు శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పొన్నం వ్యాఖ్యలు హాస్యాస్పదం

**-దొంగలు దొంగలు అంటే భుజాలు తడుముకున్నట్టుంది**

**-బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్.**

**క్రైమ్ మిర్రర్ పెగడపెల్లి:** మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ఉద్దేశించి దున్నపోతు అంటూ సంబోధించిన మరో మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను వక్రీకరిస్తున్నారని ఇది బీజేపీ బిఆర్ఎస్ కుట్ర ఆరోపించడం హాస్యాస్పదంగా ఉన్నాయని దొంగలు దొంగలు అంటే భుజాలు తడుముకున్నట్టుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి విమర్శించారు.అణగారిన వర్గాలను దళితులను తాడిత పీడిత ప్రజలను అవమానపరిచే విధంగా మాట్లాడడం కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకు మాత్రమే చెల్లుతుందని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ అప్పటి ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను వేదికపై మంత్రి అని చూడకుండ అసహ్యంతో చేయి పట్టి పక్కకు నెట్టితే ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక బీసీ మంత్రి ఎస్సీ మంత్రి అయిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను దున్నపోతు అని వేదికపై సంబోధించడం చూస్తే కాంగ్రెస్, బిఆరెస్ పార్టీలకు దళితులపై బడుగు బలహీన వర్గాలపై చూపుతున్న సవతిప్రేమ అర్థమవుతుందని అన్నారు.గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో వరంగల్ జిల్లాకు చెందిన అగ్రవర్ణాల మంత్రి దళితులకు చదువు రాదని ఉన్నతమైన ఉద్యోగాలు చేస్తున్న దళితులవల్లే తెలంగాణ వెనుకబడి పోతుందని దళిత ఉద్యోగులను అవహేళన చేసి మాట్లాడితే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రెడ్డి కుల బాందవుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని బీసీలకు దళితులకు పాలించడం చేతకాదని రెడ్డిలు,రావులు మాత్రమే పాలించడానికి అర్హులు అని బీసీలపై,దళితులపై ఉన్న అక్కసును వెళ్లగక్కారని ఇది కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల వైఖరికి నిదర్శనం అని గుర్తుచేశారు.బీసీ మంత్రి హోదాలో ఎస్సీ మంత్రి సమక్షంలో మరో ఎస్సీ మంత్రిని అవమాన పరచిన పొన్నం ప్రభాకర్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వివిధ రాజకీయ పార్టీలలో పనిచేసే రాజకీయ నాయకులు నైతిక విలువలకు కట్టుబడి సద్విమర్శలు చేసుకోవాలి తప్ప తేనెలొలుకు తెలుగు భాష తెలుగుజాతి సిగ్గుపడేలా మాట్లాడకూడదని సూచించారు.ఈసమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి తోడేటి గట్టయ్య, ఉపాధ్యక్షుడు వరద రాము, కార్యదర్శి కడారి జనార్దన్, కాకల్ల సతీష్, దళిత మోర్చా మండల అధ్యక్షుడు తడగొండ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# 6 గ్యారంటీ ల పేరుతో కాంగ్రెస్ గారడి చేసింది

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం నోటికి వచ్చిన హామీలు ఇస్తూ ఆరు గ్యారెంటీలతో గారెడి చేసి రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని.. నేడు ఆ హామీల హామీలు అమలు పరచడంలో పూర్తిగా విఫలమైందని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ విమర్శించారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని ఆయన స్వగృహంలో స్థానిక నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి నేడు అధికారం చేజిక్కించుకొని 22 నెలలు కావస్తున్న ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలం అయిందని జైపాల్ యాదవ్ చెప్పారు. కాంగ్రెస్ బాకీ పడ్డ హామీలను కాంగ్రెస్ బాకీ కార్డు రూపంలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని ప్రజలకు సూచించారు. వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పింఛన్లు పెంపు, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, రైతు భరోసా, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకంలో లక్ష రూపాయలతో పాటు తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు, మహిళలకు నెలనెల రూ.2500, విద్యా భరోసా కార్డు, ఉద్యోగ నోటిఫికేషన్లు, ఆటో కార్మికులను ఆదుకోవడం, రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు, వరి పంటకు రూ.500 బోనస్ ఇలాంటి ఎన్నో పథకాలతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయలేక పోయిందని జైపాల్ యాదవ్ విమర్శించారు. అమలు కానీ ఆరు గ్యారంటీలు, 420 హామీలను ఇచ్చి, అధికారం చేపట్టిన 100 రోజుల్లోనే అన్ని హామీలను అమలు చేస్తామని 22 నెలలు గడుస్తున్నా ఒక్క పథకమూ సక్రమంగా నెరవేర్చకుండా వాటి ఊసే ఎత్తకుండా ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందని అడ్డగోలు హామీలతో, అబద్ధాల పునాదులపై అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ కాంగ్రెస్ పార్టీ ఒక్కొక్కరికి ఎంత బాకీ ఉందో చెప్పడానికి ఈ కాంగ్రెస్ బాకీ పడిందో బాకీ కార్డు ద్వారా వివరిస్తామని చెప్పారు. కల్వకుర్తి ప్రాంత వ్యక్తి



ముఖ్యమంత్రి అయినా కూడా ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రూ. 27,500 కోట్లు ఖర్చు చేసి పనులు చేశారని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత బడ్జెట్ కేటాయించారో.. పనులు ఎంతవరకు పూర్తి అయ్యాయో చెప్పాలని ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు ఈ ప్రాంత వ్యక్తి అయిన స్వర్గీయ ఉత్తమ పార్లమెంటేరియన్ జైపాల్ రెడ్డి పేరు పెట్టడాన్ని టిఆర్ఎస్ స్వాగతిస్తుందని ఆయన పేరు పెట్టి కూడా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తట్టెడు మట్టి కూడా తీయలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనను పూర్తిగా గాలికి వదిలేసిందని చాలా చోట్ల ప్రభుత్వ కార్యాలయాల్లో పైసలు ఇవ్వనిదే పని జరగడం లేదని ఆరోపించారు. సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, కాటన్ మిల్ యూనియన్ అధ్యక్షులు సూర్య ప్రకాష్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ షాహిద్, మాజీ జెడ్పిటిసి విజితా రెడ్డి, రాష్ట్ర సర్పంచ్ల సంఘం అధ్యక్షులు లక్ష్మీ నరసింహారెడ్డి, కల్వకుర్తి మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎముక జంగయ్య, వెంకటయ్య గౌడ్, బన్నే శ్రీధర్, మనోహర్ రెడ్డి, ముత్యాల రమేష్, యువ నాయకులు శివ, అఖిల్, చారకొండ, వెల్దండ ముఖ్య నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 6 నెలల క్రితం తప్పిపోయి..గుర్తు తెలియని శవమై

వెంగళరావునగర్, అక్టోబర్ 8: పోలీసుల వైఫల్యం ఆ కన్నతల్లికి తీరని పుత్రశోకాన్ని మిగిల్చింది. ఖాకీల్లో కొరవడిన సమన్వయ లోపంతో కన్నబిడ్డ కడసారి చూపునకు నోచుకోలేకపోయింది ఆ మాతృమూర్తి. అదృశ్యం కేసును పోలీసులు సకాలంలో ఛేదించకపోవడం..మృతుడ్ని గుర్తించకపోవడంతో బాధిత కుటుంబం పాలిట శాపంగా మారింది. బాధితుల కథనం ప్రకారం%ా% రహ్మత్‌నగర్ డివిజన్ కార్మికనగర్‌కు చెందిన శ్రీను, లక్ష్మి దంపతుల కుమారుడు డి.దుర్గాప్రసాద్ (30) బిగ్ బాస్కెట్‌లో మేనేజర్ ఉద్యోగంతోపాటు డెలివరీ బాయ్‌గా కూడా పనిచేస్తుంటాడు.

## పిల్లల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్ట15 రోజులలో బాలల సంరక్షణ కేంద్రాల్లో ఉంటున్న పిల్లలకు పూర్తి స్థాయిలో డాక్యుమెంట్ లు అందించాలి**

**జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ ప్రతినిధి )అక్టోబర్ 08౹:** పిల్లల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం నిర్వహించిన జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో బాలల సంరక్షణ కేంద్రాల్లో ఉంటున్న పిల్లలకు ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, ఇతర ప్రభుత్వ డాక్యుమెంట్ లను నిబంధనల ప్రకారం ఫాలో అప్ చేస్తూ రాబోయే 15 రోజులలో పూర్తి స్థాయిలో జారీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. గత 3 నెలలకు సంబంధించి ఆర్.బి.ఎస్.కే. పని తీరుపై రిపోర్ట్ అందించాలని అన్నారు. పోక్సో కేసుల నమోదు, వాటిపై తీసుకున్న చర్యలు వివరాలను కలెక్టర్ తెలుసు కున్నారు. పోక్సో చట్టం ప్రకారం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పరిహారం అందించాలని అన్నారు. ఈ సమావేశంలో డి.డబ్ల్యూ.ఓ. కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా బాలల సంరక్షణ అధికారిణి విష్ణువందన, సిడిపిఓ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నిత్య అన్నదానం కోసం ఆలయాలకు రూ. 15,3000 వేలు విరాళం అందజేత

**తన మానవత్వాన్ని చాటుకున్న పుప్పాల అజయ్ కుమార్**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 30 (క్రైమ్ మిర్రర్) :** హైదరాబాద్ నగరం పాతబస్తీ చత్రినాక ప్రాంతానికి చెందిన పుప్పాల అజయ్ కుమార్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాయలసీమలోని అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి, బుగ్గర్స్మేశ్వర స్వామి ఆలయం, మహానంది క్షేత్రాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు ఆలయాలకు వారి కుటుంబ సభ్యులతో కలిసి భక్తుల కోసం శాశ్వత నిత్య అన్నదానం చేయాలని దృఢ సంకల్పంతో చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆలయాలకు వచ్చే భక్తుల సౌకర్యం కోసం నిత్య అన్నదానం నిర్వహించాలని అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి రూ. 51,000, బుగ్గర్స్మేశ్వర స్వామి ఆలయానికి రూ. 51,000, మహానంది శివాలయానికి రూ. 51,000 వేల రూపాయలు అన్నదానం నిమిత్తం ఆలయ



నిర్వాహకులకు సామాజిక కార్యకర్త పుప్పాల అజయ్‌కుమార్ తన కుమారుడు పుప్పాల మణిరాగ్ జన్మదినోత్సవం సందర్భంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పుప్పాల అశ్వీన్ కుమార్,

# స్థానిక ఎలక్షన్లలో న్యూ డెమోక్రసీ అభ్యర్థులను గెలిపించండి

**న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు పుల్లన్న**

**గంగారం(క్రైమ్ మిర్రర్):** గంగారం మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఆదివాసి ప్రాంతాలను జనరల్ రిజర్వ్ చేయడం రాజ్యాంగానికి వ్యతిరేకం ఐదవ షెడ్యూల్ ప్రకారం జిల్లాలో జనరల్ చేసిన స్థానాలను రద్దుచేసి ఎస్టీ రిజర్వ్ చేయాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో పాలకవర్గ పార్టీలను ఓడించండి.విప్లవపార్టీ అయినా న్యూడెమోక్రసీ పార్టీ బలపరిచే అభ్యర్థులను గెలిపించండి. ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కామ్రేడ్ పుల్లన్న. స్థానిక సంస్థలు ఎన్నికల్లో 2025 సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేస్తూ సర్పంచ్ ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలను. రీజార్డు చేస్తూ విడుదల చేసిన ప్రకటన లో ఆదివాసి ప్రజానీకం అధికంగా ఉన్న ప్రాంతాలలో ఆదివాసులకు రిజర్వ్ చేయకుండా జనరల్ కేటాయించడం. భారత రాజ్యాంగానికి. ఐదవ షెడ్యూల్ కి వ్యతిరేకం. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అడవి సంపదను దోసి పెట్టేందుకు దేశంలో ఆదివాసీల హననం ఒకపక్క కొనసాగిస్తుంటే. ప్రజా పాలన పేరుతో తెలంగాణ రాష్ట్రంలో అధికారానికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం. రాజ్యాంగం ఆదివాసులకు కల్పించిన హక్కులను కాలరాస్తూ ఐదవ షెడ్యూల్ ను తుంగలో తొక్కుతున్నారు. షెడ్యూల్ ప్రాంతంలో ఉండి ఎస్టీ రిజర్వ్ అయి ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాల ప్రాంతాలలోని సర్పంచ్ ఎంపీటీసీ, జడ్పిటిసి. స్థానాలను కాంగ్రెస్ తన రాజకీయ ఆధిపత్యం



కొరకు ఎస్టీ రిజర్వుడు చేయకుండా జనరల్ చేసింది. ఇదే మాదిరిగా రాబోయే రోజులలో ములుగు నియోజకవర్గాన్ని జనరల్ చేస్తే మంత్రి సీతక్క గారు ప్రశ్నించకుండా ఉంటారా ఆదివాసి బిడ్డగా ఉండి. ఆదివాసి ప్రాంతాలకు మరియు ప్రజలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకుంటున్నారు. ఈ సందర్భంగా సీతక్క రిజర్వేషన్ల గురించి మాట్లాడకుండా మౌనంగా ఉండటం సోషనీయం. రాజకీయ ఆధిపత్యం కొరకు ఇలా చేయడం. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం. కాంగ్రెస్ పార్టీ చెప్పుకునే ప్రజా పాలనకు కూడా వ్యతిరేకం. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో జనరల్ రిజర్వ్ చేయడం. ఈ ప్రాంత ఆదివాసుల హక్కులను కాలరాయడమే అంతేకాకుండా ఈ ప్రాంతం సంపదను దోచుకునేందుకు కుట్ర కూడా దాగి ఉంది. ఆదివాసి ప్రజలారా సమయం సందర్భం వచ్చింది ప్రశ్నించే తత్వం మరవకుండా వివిధ పార్టీలో ఉన్న ఆదివాసులు ఏకమై మన ఆదివాసి ఆస్తిత్వ హక్కుల కొరకు ఉద్యమించాలి.

# డెంగ్యూ వ్యాధితో బాలుడు మృతి.



**బయ్యారం,అక్టోబర్ 8.(క్రైమ్ మిర్రర్):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని జగ్గు తండా గ్రామంలో విషాదం చోటు చేసుకుంది.గోగుల అజయ్(15) డెంగ్యూ జ్వరంతో బాధపడుతు బుధవారం మృతి చెందాడు.మృతుని తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం సెప్టెంబర్ 28వ తారీకు తీవ్ర జ్వరంతో బాధపడుతున్న కొడుకుని తీసుకొని మహబూబాబాద్ జిల్లా ప్రధాన ఆసుపత్రికి తీసుకువెళ్లారు.ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించగా డెంగ్యూ ఫీవర్ గా వైద్యులు నిర్ధారించారు.ఆసుపత్రిలో డాక్టర్ ఎంజీఎం కు రిఫర్ చేశారు.అక్కడ వారం రోజులపాటు చికిత్స పొందుతున్న క్రమంలో రక్తకణాలు తగ్గడంతో బుధవారం తెల్లవారుజామున మృతి చెందాడు. - అజయ్ మృతి చాలా బాధాకరం అని బాలుడు చదివే ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దేవేంద్ర చారి విచారం వ్యక్తం చేశారు.పదవ తరగతి చదువుతున్న అజయ్ చదువుల్లో,ఆటల్లో చురుకుగా పాల్గొనే వాడని ఒక్కసారి విన్న పాఠాన్ని మర్చిపోయే వాడు కాదని, అతని మరణ వార్త చాలా బాధాకరంగా ఉందని అన్నారు. అజయ్ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించారు. స్కూల్లో రెండు నిమిషాల పాటు విద్యార్థులు,ఉపాధ్యాయులు మౌనం పాటించారు.

# బదిలీపై వెళుతున్న రాంజీ నాయక్‌కి సన్మానం.

**-నూతన వ్యవసాయ శాఖ అధికారిగా రాజు బాధ్యతలు.**

**బయ్యారం,అక్టోబర్ 8. (క్రైమ్ మిర్రర్):** గత ఏడు సంవత్సరాలుగా బయ్యారం మండల వ్యవసాయ శాఖ అధికారిగా పనిచేసిన బానోత్ రాంజీ నాయక్ మహబూబాబాద్ ఏడిఏ కార్యాలయానికి బదిలీపై వెళుతున్నట్లు ఏడిఏ శ్రీనివాసరావు తెలిపారు.వారి స్థానంలో కే.రాజు నూతన మండల వ్యవసాయ శాఖ అధికారిగా బాధ్యతలు చేపడుతున్న తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం కొతపేట - గంధంపల్లి రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏడిఏ శ్రీనివాస్ సమక్షంలో మండల పెర్టిలైజర్- పెస్టిసైడ్స్ డీలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బదిలీపై వెళుతున్న ఏఓ రాంజీ నాయక్ కు వీడ్కోలు పలుకుతూ,నూతన వ్యవసాయ శాఖ అధికారి రాజుకి స్వాగతం పలుకుతూ పూల భోకేలు ఇచ్చి శాలువాతో ఘనంగా వారిని సత్కరించారు. ఈసందర్బంగా డీలర్లు మాట్లాడుతు రాంజీ నాయక్ చిన్న సన్నగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న రైతులకు అన్ని విధాలుగా సహకరిస్తూ ప్రజల ఆధారాభిమానాలు



పొందారని అలాగే నూతన వ్యవసాయ శాఖ అధికారి రాజు కూడా అందరికీ సహకరిస్తూ పని చేయాలని కోరుకున్నారు. రైతు సోదరులందరూ పంట నమోదు విధిగా చేయించుకోవాలనీ,పత్తి,వడ్లు కొనుగోలు సమయాల్లో పంట నమోదు వివరాల ఆధారంగానే అమ్మకాలు కొనగోలు చేయబడతాయి. రైతులు విధిగా పంట నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఇఓలు ఫయాజ్, నాగరాజు, తేజస్వినీ,సొసైటీ స్టాఫ్ అసిస్టెంట్ రాజేష్, సిబ్బంది సురేష్,సతీష్,ముధాకర్ ఫెర్టిలైజర్ మండల అధ్యక్షులు సూరం సుధాకర్ రెడ్డి,డీలర్లు కళింగ రెడ్డి,శేఖర్, కార్షక్ క్రాంతి, రంజాన్, ఇస్మాయిల్,మీరా,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# జస్టిస్ గవాయి పై దాడిని కెవిపిఎస్ ఖండన

**జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య**



**మరిపెడ,అక్టోబర్8(క్రైమ్ మిర్రర్):** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సిజే.గవాయిపై సుప్రీంకోర్టు ఆవరణలో జరిగిన దాడి ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య డిమాండ్ చేశారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఈ సంఘటనను తీవ్రంగా ఖండించారు.ఆర్ఎస్ఎస్ ముసుగులో ఉన్న మతోన్మాద న్యాయవాది బూటు కాలితో దాడి చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడికి సమానమని వ్యాఖ్యానించారు.ఇలాంటి వ్యక్తులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుని, అరాచక న్యాయవాదిని శిక్షించాలన్నారు.సుప్రీంకోర్టు వంటి అత్యున్నత న్యాయస్థానం ప్రాంగణంలో ఇటువంటి ఘటనలు చోటుచేసుకోవడం భారత రాజ్యాంగానికి అవమానమని ఆయన పేర్కొన్నారు.ఆ న్యాయవాది జస్టిస్ గవాయి కి బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు.భారత రాజ్యాంగం అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పిస్తుందనీ,మనువాద భావజాలంతో న్యాయస్థాన ప్రాంగణంలో దాడి చేయడం సిగ్గుచేటు చర్య అని జిన్నా లచ్చయ్య అభిప్రాయపడ్డారు.ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ ఈ ఘటనకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని నిర్ణయించిందని ఆయన తెలిపారు.

# భగవద్గీత దర్శనం పై పరిశోధన పత్రంతో పెద్దోజు నరేష్‌కు ఆహ్వానం



**మరిపెడ,అక్టోబర్8(క్రైమ్ మిర్రర్):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రానికి చెందిన కవి పెద్దోజు నరేష్ కు తమిళనాడులోని మదురైలో జరగనున్న అంతర్జాతీయ తెలుగు సదస్సుకు ఆహ్వానం.ప్రముఖ కవి, రచయిత,విమర్శకులు పెద్దోజు నరేష్ అంతర్జాతీయ తెలుగు సదస్సులో పాల్గొనే అవకాశం లభించింది. తమిళనాడు మదురైలోని మదురై కామరాజ్ యూనివర్సిటీ ప్రాంగణంలో అక్టోబర్ 9,10,11 తేదీలలో మూడు రోజుల పాటు జరుగనున్న విశ్వర్షి వాసిలి వ్మాయం-దృక్పథం ఆవిష్కరణ అనే తెలుగు అంతర్జాతీయ సదస్సులో ఆయనపాల్గొననున్నారు.ఈ సందర్భంగా పెద్దోజు నరేష్ విశ్వర్షి వాసిలి నేను కావ్యం- భగవద్గీత దర్శనం అనే అంశంపై తన పరిశోధన పత్రాన్ని సమర్పించనున్నారు.తెలుగు సాహిత్యానికి తన కృషితో విశేష సేవలందిస్తున్న నరేష్ ని పలువురు ప్రముఖులు అభినందించారు.ఈ సదస్సులో తెలుగు సాహిత్య రంగానికి చెందిన పండితులు, పరిశోధకులు, రచయితలు, విమర్శకులు పాల్గొననున్నారు.

# అమ్మ పేరుతో మొక్క నాటిన కూతురు అమూల్య



**మహబూబాబాద్,అక్టోబర్ (క్రైమ్ మిర్రర్):** మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని హస్తినపురం కాలానికి చెందిన చందుపట్ల పద్మావతి పెదకర్మ సందర్భంగా వారి జ్ఞాపకార్థంగా ఆమె కూతురు అమూల్య తో మొక్కలు నాటించిన హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మన బాధ్యతగా మొక్కలు నాటి వాటిని మన ఇంటిలో చిన్న పిల్లలను ఏ విధంగా సంరక్షిస్తమో అదే విధంగా మొక్కలను రక్షించాలని అన్నారు.అమ్మ పేరుతో మొక్క నాటడం జీవితంలో ఒక గొప్ప అనుభూతి అని పద్మావతి కూతురు అమూల్య తెలిపారు.మా అమ్మా జ్ఞాపకార్థంగా నాతో మొక్కలు నటించిన పర్యావరణ ప్రేమికుడు దైద వెంకన్నకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్రాంతి,బీజేపీ జిల్లా కార్యదర్శి ధారా హిందుభారతి,ధారా వెంకటేశ్వర్లు,బాబ్జీ,గోనే రవి,వెంకన్న,పుల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీటీసీ ఎంపీటీసీ నామినేషన్ ఏర్పాట్ల పరిశీలన

**కాసిపేట అక్టోబర్ (క్రైమ్ మిర్రర్):** కాసిపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్ ఏర్పాట్ల ను అధికారులు పరిశీలించారు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో నామినేషన్ ఏర్పాట్లు చెక్ స్లిప్ ప్రకారం ఎన్నికల అధికారి పురుషోత్తం నాయక్, తహసీల్దార్ సునీల్ కుమార్, ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, ఎంపీటీసీ ఆర్వోలు రాథోడ్ రమేష్, సాంబమూర్తి, ఎంపీవో శేఖ్ సఫ్దర్ అలీ, డీటీ అంజయ్య పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరిడెండెంట్ అల్లూరి లక్ష్మయ్య, సీనియర్ అసిస్టెంట్ ఆకుల లక్ష్మీ నారాయణ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# పత్తి కొనుగోలుకు ఏర్పాట్లు చేపట్టాలి





జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**కొమురం భీం జిల్లా ప్రతినిధి అక్టోబర్ 08 ప్రజా జ్యోతి: (క్రైమ్ మిర్రర్): భీం ఆసిఫాబాద్ :** జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియ కొరకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండలం అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి సి.సి.ఐ., మార్కెటింగ్, పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ, తూనికలు కొలతలు, విద్యుత్, అగ్నిమాపక శాఖల అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులతో పత్తి కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు సందర్భంగా కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఈ సంవత్సరం 3 లక్షల 34 ఎకరాలలో పత్తి పంట సాగు జరుగుతుందని, 38 లక్షల క్వింటాళ్ల పత్తి పంట దిగుబడి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని, కేంద్ర ప్రభుత్వం పత్తి పంటకు 8 వేల 110 రూపాయల మద్దతు ధరను ప్రకటించిందని తెలిపారు. రైతులు కిసాన్ కపాస్ యాప్ ద్వారా పత్తి పంటను విక్రయించుకునేందుకు స్లాట్ బుక్ చేసుకోవలసి ఉందని, వ్యవసాయ శాఖ అధికారులు ప్రతి రైతుకు యాప్ వినియోగం, స్లాట్ బుకింగ్ పై అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో నవంబర్ మొదటి వారంలో పత్తి కొనుగోలు చేపట్టడం జరుగుతుందని, జిన్నింగ్ మిల్లులలో ఏమైనా మరమ్మత్తులు ఉన్నట్లయితే సమయంలోగా పూర్తి చేసుకుని కొనుగోలుకు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు నాణ్యమైన విద్యుత్ అందించాలని, జిన్నింగ్ మిల్లులలో ఎలాంటి అగ్ని ప్రమాదాలకు అవకాశం లేకుండా అగ్నిమాపక శాఖ తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. తూనికలు కొలతల శాఖ అధికారులు జిన్నింగ్ మిల్లులలో ఎలక్ట్రానిక్ తూకాన్ని తనిఖీ చేయాలని, పత్తి నిల్వలు పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిన్నింగ్ మిల్లులలో రైతులకు అవసరమైన త్రాగునీరు, నీడ కల్పించాలని, జిల్లాలో 24 జిన్నింగ్ మిల్లుల ద్వారా పత్తి కొనుగోలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రైతులు దళారులకు విక్రయించకుండా సి.సి.ఐ. కేంద్రాలలో విక్రయించి కనీస మద్దతు ధర పొందాలని తెలిపారు కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ అధికారి అశ్వక్ అహ్మద్, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, విద్యుత్ శాఖ ఎస్. ఈ. శేషరావు, జిల్లా రవాణా శాఖ అధికారి రామ్ చందర్, సంబంధిత శాఖల అధికారులు, సి.సి.ఐ. అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు తదితరులు పాల్గొన్నారు

# లారీల వల్ల పూర్తిగా రోడ్డు ధ్వంసం.

**కౌటాల 08 (క్రైమ్ మిర్రర్):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలో నీ ముత్తంపేట్ పా రి డి రోడ్డుపై మొత్తం పెట్ గ్రామస్తులు రోడ్డుపైన లారీలు ఆపి నిరసన చేశారు అస్తమానం నడుస్తున్న లారీల వలన పా రి డి మొత్తం పేట్ మధ్య రోడ్డు పూర్తిగా గుంతల మయం ఏర్పడింది రైతులు పొలంలో వెళ్లాలన్న ప్రయాణికుల కు తీరని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు రోగులు గర్భిణీ స్త్రీలు అత్యవసరమైన పరిస్థితిలో 108 అంబులెన్స్ రావాలన్న కూడా రాలేని పరిస్థితిలో ఎదుర్కొంటున్నారు పా రి డి కౌటిసొండ్ గాం గ్రామాల్లో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు అధికారులకు ఎవరికి చెప్పినా పట్టించు




కోలేని పరిస్థితిలో తీరని దుస్థితులను ఎదుర్కొం టున్నారు ఇకనైనా కేసర్ యజమానులు కండ్లు తెలుసుకొని ఈ గ్రామాల ప్రజలకు న్యాయం జరిగించాలని గ్రామవాసులు కోరుతున్నారు..



# వన్య ప్రాణులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

బి.ప్రవీణ్ నాయక్ ముత్యం పల్లి డిప్యూటీ రేంజ్ ఆఫీసర్

**కాసిపేట అక్టోబర్ 08(క్రైమ్ మిర్రర్):** జాతీయ వన్యప్రాణి వారోత్సవాల సందర్భంగా బుధవారం ముత్యంపల్లి సెక్షన్ పరిధిలోని గిరిజన ఆశ్రమ హై స్కూల్ మల్కే పల్లి లో విద్యార్థులకు వన్య ప్రాణుల ఆవశ్యకత గురించి ముత్యంపల్లి డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ బి. ప్రవీణ్ నాయక్ అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జాతీయ వన్యప్రాణుల వారం అక్టోబర్ 2 నుండి 8 వరకు నిర్వహిస్తామని ఈ సంవత్సరం వన్యప్రాణుల యొక్క వారం ఇతివృతం “మనిషి- వన్యప్రాణుల సహజీవనం” మానవులు వన్యప్రాణుల మధ్య పరస్పర చర్యలను పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు మానవులకి వన్యప్రాణులకు మధ్య పెరుగుతున్న సంఘర్షణ నుండి సహజీవనం వైపు దృష్టి మరలచేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ,విద్యార్థులు ఈ దశ నుండే పర్యావరణం పై వన్యప్రాణుల సంరక్షణ పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు ఈ సందర్భంగా విద్యార్థులకు వన్యప్రాణుల ఆవశ్యకత కు సంబంధించిన వీడియోలను చూపించారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు హరి నాయక్, శంకర్ బీట్ ఆఫీసర్ శ్రీధర్ పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు స్లేట్ విద్యార్థులు ఎంపిక

**జన్నారం,అక్టోబర్8(క్రైమ్ మిర్రర్):** రాష్ట్రస్థాయిలో నిర్వహించే నెట్ బాల్ క్రీడా పోటీలకు తమ పాఠశాల విద్యార్థులు ఎంపిక అయ్యారని స్లేట్ పాఠశాల ప్రిన్సిపల్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. బుధవారం రోజున పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ...ఈ నెల 9, 10 వ తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని డి ఎస్ ఏ క్రీడా మైదానంలో నిర్వహించే 7వ రాష్ట్ర స్థాయి నెట్ బాల్ క్రీడా పోటీలకు మంచిర్యాల జిల్లా నుండి స్లేట్ పాఠశాలకు చెందిన విద్యార్థులు భాను చరణ్, అరవింద్, తేజశ్విన్ లు ఎంపికయ్యారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను స్లేట్ విద్యా సంస్థల చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి, డైరెక్టర్ ఏనుగు రజిత రెడ్డి, ప్రిన్సిపాల్ షిరీన్ ఖాన్ తో పాటు పీఈటీలు సంతోష్, నాగేష్, జ్యోష్ణ, ఉపాధ్యాయులు అభినందించారు.

